స్టెల్లా కేసి చూసాను. కింది పెదవిని పళ్ల మధ్య నొక్కి పెట్టి ఏకాగ్రతతో టైపు చేస్తోంది. పెదవులు రెండూ ఎర్రగా పండిన దొండపండ్లలా ఉన్నాయి. గులాబీ రేకుల్లోని కోమలత్వం బుగ్గల్లో ద్యోతక మవుతోంది. చేతుల కదలికల వల్ల లోనెక్ జాకెట్‌లో శిఖర ద్వయ సమరం జరుగుతున్నట్టుంది.

బ్రహ్మదేవుడు స్టెల్లా కొలతలు ఎంతో జాగ్రత్తగా ఏ లోపం లేకుండా తయారు చేసాడనిపిస్తోంది. విశాలమైన వక్షస్థలం వంపు తిరిగి నాభి దగ్గరకి వచ్చేటప్పటికి గుప్పెడయింది. పిరుదులు గోదావరి ఇసుక తిన్నెల్లా నన్నెలు కురిపిస్తున్నాయి. సృష్టిలోని ప్రతి పదార్థం అణు నిర్మితమని శాస్త్రం చెబుతోంది. కాని ప్రతి అణువూ అందంగా ఉండేది ఈ సృష్టిలో నా దృష్టిలో స్త్రీయేనేమో? బ్రహ్మ కళాత్మ హృదయానికి నిలువుటద్దం-స్త్రీ.

"హలో..." ఎప్పుడు నా దగ్గర కొచ్చి నిలబడిందో గమనించలేదు. స్టెల్లా పిలుస్తుంటే ఈ ప్రపంచంలోకొచ్చి దొరికిపోయిన దొంగలా సిగ్గుపడ్డాను.

"ఏమిటి సంగతి? మీ ఆవిడ కాపురానికొచ్చేస్తోందా? కలల్లో తేలిపోతున్నారు." ఎవరికీ వినబడకుండా గొంతు తగ్గించి అడిగింది.

ఒక పరాయి స్త్రీతో ఇలా మాట్లాడనంటూ రావడం చాలా దురదృష్టకరం కాని తప్పదు.

కొద్ది క్షణాలు స్టెల్లా నుదుటి మీద ఆశ్చర్యకరమైన సంగతి విన్న సూచనగా ముడతలు పడ్డాయి.

"సంతోషంగా ఒప్పుకుంటున్నాను." చెప్పేసి వెళ్లిపోతున్న స్టెల్లాని ఆశ్చర్యంగా చూస్తూండిపోయాను. ఆ క్షణంలో నాకు ఆమె ఒక దేవతలా కనబడింది.

# అనుభవం

## -గోపరాజు ఉమా నరసింహారావు

"అవును" అన్నట్టు తల ఊపి, నేను చెప్పబోయే విషయానికి ఆమె స్పందన ఎలా ఉంటుందోనన్న భయంతో ఆగిపోయాను.

"అభినందనలు అందుకోండి. అన్నట్టు మీ కొత్త కాపురానికి నానుండి ఏమైనా సాయం కావాలా?"

ఒక్కసారి చుట్టూ చూసాను. అందరూ ఎవరి పనుల్లో వాళ్లు నిమగ్నమై ఉన్నారు. గట్టిగా ఊపిరి పీల్చుకున్నాను. రెండుమూడు రోజుల నుండి మనస్సులో మథనం జరుగుతోంది. అద్దం ముందు నిలబడి ఎన్ని వందలసార్లు రిహార్సల్స్ వేసుకున్నానో నాకే తెలియదు. అదృష్టవశాత్తూ స్టెల్లాని అడగాల్సిన దానికి మార్గం సులభం అయింది.

"చెప్పండి...ప్రకాష్..."

"అలా కేంటీన్ వైపు వెళదాం రండి" అంటూ లేచాను. స్టెల్లా నన్ను అనుసరించింది. నేను ధైర్యం అంతా కూడదీసుకుని చెప్పేసాను, కుర్చీల్లో కూర్చోగానే.

"నాకు...నాకు...వారంరోజుల్లో శోభనం ఏర్పాటు చేసారు. కాపురానిక్కూడా తీసుకురావాలి. నాకు అది...ఆ అనుభవం లేదు. ఆ విషయంలో మీ సహకారం కావాలి"

ఇంటి దగ్గర నుండి ఉత్తరం వచ్చినప్పట్నుంచీ హృదయం కల్లోల సముద్రమే అయింది. ఏదో తెలియని భయం భూతంలా ఆక్రమించుకుంది.

ఒక ప్రక్క సంతోషం, మరోప్రక్క కంగారుతో మది అడకత్తెరలో పోకచెక్కలా అయింది. స్త్రీ సంగమంతోనే పురుషుడికి పూర్ణత్వం సిద్ధిస్తుంది. ప్రకృతికి ప్రతిరూపమైన స్త్రీతో కలవడంలోని అలౌకికానందం ఈ జగత్తులో మరేదీ లేదు. జీవాత్మ పరమాత్మ ఒడిలో సేద దీరడమే రతి. స్త్రీ అనురాగ వర్షంలో తడిసిన తనువు పులకించి ఆమె చూపుల కిరణాలు మన్మథ బాణాలై తగిలిన వేళ మనస్సులో ఇంద్రధనుస్సు ప్రత్యక్షమవదూ?

శరీరంలోని అణువణువూ ఆవేశంతో అగ్ని పర్వతంలోని లావాలా ఎగసిపడి-స్పందనకి వందనాలర్పించిన మది పద్మమై వికసించి-కాలం ఇద్దరి మధ్య చిక్కుకుని చేతికి చిక్కని పాదరసంలా జారిపోతూ-రెండు హృదయాలు రసోద్వేగంతో మమేకమై సృష్టిలోని అనంతానంతమైన పాలపుంతల్లోకి ప్రయాణం చేస్తూ-కాలానికీ ప్రదేశానికీ అతీతమై-కొత్త ప్రాణి ఉనికికి ఊపిరిపోస్తూ అలసి సొలసి దీరిన క్షణాలు ఎంత అద్భుతమైనవి? అప్పుడు నుదురుకి పట్టిన స్వేద బిందువులు సైతం వేదాలకు భాష్యం చెబుతాయి.

★ ★ ★

హుషారుగా తల దువ్వుకుని బట్టలకి సెంటు రాసుకున్నాను. ఆఫీసు వదిలిన తరువాత స్టెల్లా చిన్న చీటీ మీద రాత్రికి రమ్మని రాసి చేతికి ఇచ్చింది.

ఆమె పట్ల నా మనస్సు కృతజ్ఞతతో నిండిపోయింది. ఇన్నాళ్లూ ఆమె అంటే నాకు కొంచెం చులకన భావం ఉన్నమాట వాస్తవం. ఆమె శీలవతి కాదన్న విషయాన్ని ఆఫీసులో అందరూ చెప్పుకుంటూ ఉంటారు. ఏదిఏమైనా ఇప్పుడు నాకు చేస్తున్న సాయం మరిచిపోలేనిది.

నేను ఇప్పటి వరకూ స్త్రీ స్పర్శ ఎరుగను. చిన్నప్పట్నుంచీ నా మొహమాటంవల్ల ఆ అనుభవం వరకూ వ్యవహారం రాలేదు. కాలేజీలో అమ్మాయిలు నవ్వుతూ వచ్చి మాట్లాడుతుంటే ముడుచుకుపోయేవాడిని. అందుకేవాళ్లు నాకు శ్రీరామచంద్రుడు, ఋష్యశృంగుడు లాంటి పేర్లు తగిలించి దూరంగా జరిగిపోయారు.

నాకెందుకో భార్యతోనే ఆ అనుభవం మధురంగా ఉంటుందనిపించేది. శీలం అన్నది స్త్రీకి ఎంత అవసరమో, పురుషుడి క్కూడా అంతే అవసరమని నా అభిప్రాయం.

చదువు అయిపోయిన తరువాత ఉద్యోగం వచ్చింది. మా వాళ్లు పెళ్లి సంబంధాలు చూడ్డం ప్రారంభించి నేను 'ఊ' అన్న తరువాత నెల రోజుల క్రితం శైలజ మెళ్లో మూడు ముళ్లూ వేయించారు. అప్పుడే ఆ శోభనం కాస్తా అయిపోతే ఇప్పుడీ పరిస్థితి వచ్చేది కాదేమో. ఏవో కారణాల వల్ల శోభనం వాయిదా పడింది. నేను హైదరాబాదువచ్చేసాను.

ఆ అనుభవం కోసం తహతహలాడుతున్న దేహానికి దాహం ఎక్కువైంది. మదనతాపం, విరహం ఎక్కువై ఉపశమనం కోసం ఏం చెయ్యాలో తెలియక తికమకపడుతున్న విపత్కర పరిస్థితుల్లో నా కొలీగ్ రాఘవం బాంబులాంటి మాట పేల్చాడు.

"ప్రకాష్ మొదటి రాత్రి భార్యని సంతృప్తి పర్చలేకపోతే ఇంక జీవితాంతం ఆ భార్య భర్తని చులకనగా చూస్తుంది. ఏ మాటకీ విలువ ఇవ్వదు. మగతనం నిరూపించుకోలేని మగాడంటే ఆడదాని దృష్టిలో చాలా హీనమై పోతాడు. రెండవ రోజు విజయం సాధించినా మొదటి రోజు ఏర్పర్చుకున్న అభిప్రాయంలో మార్పు ఉండదు. జాగ్రత్తగా వ్యవహారం నడుపు"

అతని మాటలకి న గుండెల్లో గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు పరుగెత్తినట్టు భావన కల్గింది. చెమటతో ఒళ్లంతా తడిసిపోయింది. ఇన్నాళ్ళూ శీలం గురించి నేను భ్రమలో

**కథల పోటీ శృంగారం విభాగంలో**
**కన్సొలేషన్ బహుమతి (రూ.1,250) కథ**

ఉన్నానా? తొలికలయికని ఎంతో మధురంగా ఊహించుకున్నాను కానీ ఈ కోణం నుండి ఆలోచించలేదు.

నేను నా భార్య శైలజనే మనఃస్ఫూర్తిగా ప్రేమిస్తున్న మాట వాస్తవమే కాని ఫస్ట్ నైట్ ఫెయిలయితే చిన్న చూపు చూస్తుందేమో? అప్పుడు సంసారం సరిగ్గా నడవదు. జీవితాంతం బాధపడుతూ జీవచ్ఛవంలా బ్రతకాలి. అపురూపంగా కన్న కలలు కల్లలయిపోతాయి. అలాంటి పరిస్థితి రాకుండా ఏం చెయ్యాలి?

సమస్యకి పరిష్కారం కూడా రామాన్నే అడగడం జరిగింది. "ఏముందీ చాలా సులభం. శోభనం జరిగే ముందే ఆ అనుభవం సంపాదించడమే."

కాని అన్నంత సులభం కాదు అనుభవం, సంపాదించడం. ఒక ప్రక్క శీలం కోల్పోవడం జరుగుతుందన్న బాధ కల్గుతోంది.

"నాకో ఆలోచన వస్తోంది. అందులో కొంత ప్రమాదం కూడా ఉందనుకో. స్టెల్లాకి మొగుడూ, సంసారం అంటూ ప్రత్యేకంగా ఏమీలేవు. మొగుడిని వదిలేసిందని కొందరంటారు. ఆమె శీలం గురించి నువ్వు కూడా వినే



"వేశ్యల దగ్గరకి వెళ్లడం మంచిది కాదు. వాళ్ళ దగ్గరకి వెళ్ళితే నువ్వు శోభనానికొక్కకుండా సుఖరోగాల డాక్టరు దగ్గరకెళ్లాలి."

"మరేం చేద్దాం?" నేను పూర్తిగా రామం మీదే ఆధారపడ్డాను. అలాంటి విషయాల్లో నాకు అనుభవం లేదు. అతను చెప్పడం, నేను ఆచరించడం తప్ప మరోదారి లేదు.

ఉంటావు. స్టెల్లాకి సంగతి అంతా చెప్పి సహకారం కోరు. ఆమెకు నువ్వంటే మంచి అభిప్రాయం ఉందిలే. తిరస్కరిస్తుందేమో కాని అల్లరి మాత్రం చెయ్యదు. కాని నేను ఈ సలహా ఇచ్చినట్టు ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకు."

"గొడవ చేసి ఆఫీసరుకి ఫిర్యాదు చేస్తే...." నా సందేహాన్ని వ్యక్తం చేసాను.

"గాడిద గుడ్డు. స్టెల్లా సుమతి, సావిత్రి, సీతల కోవకి చెందిన పతివ్రత ఏమీ కాదు. నువ్వు మంచి వయస్సులో అందంగా ఉన్నావు. ఆమె యవ్వనం అడవి కాచిన వెన్నెలయిపోతోంది. ఇన్నాళ్లూ మడి కట్టుకుని కూర్చుందని నేననుకోవడం లేదు. అందులోనూ ఆ సుఖం అలవాటయిన ప్రాణం పదే పదే కావాలని కోరుకుంటుంది. ఇలాంటి వ్యవహారాలు పైకి రావుగాని చాలా జరుగుతూనే ఉంటాయి.

''నా కెందుకో భయంగా ఉంది.''

''ఏడిసినట్టుంది. ఇరవై అయిదేళ్లు వచ్చినా ఆ అనుభవం లేకపోవడం నవ్వు పుట్టించే విషయం. పోనీ అని దయతలిస్తే ఇదీ వరస'' తనక్కావలసిన పాతఫైలు వెతకడంలో మునిగిపోయాడు. మా ఇద్దరి సంభాషణ రికార్డు రూమ్‌లో జరిగింది. సాధారణంగా అక్కడి కెవరూ రారు.

రామం సలహామీద స్టెల్లాని అడగడం, ఒప్పించడం జరిగింది. నా ఆలోచనలు ఆపి ఈ ప్రపంచంలోకి వచ్చి చుట్టూ చూసాను. స్టెల్లా ఇల్లు దాటిపోయాను. గతంలో ఒకసారి ఆమె ఇంటికి వెళ్లాను స్టెల్లా వ్యక్తిగత జీవితం ఎలాంటిదైనా నాతో మాత్రం చాలా మర్యాదగా ప్రవర్తిస్తుంది. నా పెళ్లికి కోనసీమలోని పల్లెటూరికి ఎన్నో కష్టాలు పడివచ్చింది.

''మీరు చాలా అదృష్టవంతులు ప్రకాష్.'' అంది పెళ్లికూతురు శైలజని చూసిన తరువాత.

నిజానికి శైలజ చాలా అందంగా ఉంటుంది. పదహారణాల తెలుగుదనానికి ప్రతిరూపంలా ఉంటుంది. ముగ్ధత్వం, స్నిగ్ధత్వం కలబోసిన ముద్దబంతి పూవులా ఉంటుంది. తెల్లవారు ఝామున తుషార బిందువులతో తడిసి పునీతమైన గులాబీలా ఉంటుంది. స్వచ్ఛమైన సహజ సౌందర్యానికి నిర్వచనంలా ఉంటుంది.

పెళ్లి చూపుల్లో ఆరుద్ర పురుగు రంగు పట్టు చీర కట్టుకుని మంద గమనంతో రాయంచలా వచ్చి చాపమీద కూర్చున్నప్పుడు నా హృదయ స్పందన రెట్టింపయ్యింది. అలవోకగా కళ్లెత్తి నాకేసి రెండు క్షణాలు చూసి నేను తదేకంగా చూస్తుండడంతో సిగ్గుపడి తలవంచుకుంది.

''అలా గుడ్లప్పగించి నోరు తెర్చుకుని చూడకురా బాగుండదూ.'' అమ్మ చెవిలో గుసగుసలాడ్డంతో సర్దుకుని మామూలుగా కూర్చున్నా హృదయం ఎందుకో తియ్యగా మూల్గింది. ఆ అందం నా సొంతం అయిపోతే బాగుండుననిపించింది.

శైలజతో నా వివాహానికి ఆమోదం తెల్పి హైదరాబాద్ వచ్చాను. ఆమెతో పెళ్లయితే నడిచి వచ్చి తల నీలాలు సమర్పించుకుంటానని వెంకటేశ్వరుడికి ఒప్పుకున్నాను. ఎందుకంటే పెద్దవాళ్ళు జాతకాలు, శాఖలు, తోకలు అంటారు. నక్షత్రం మంచిది కాదంటారు. గతంలో రెండు సంబంధాలు అలా తప్పిపోయాయి.

ఒకానొక శుభ ముహూర్తాన పెళ్లి ముహూర్తం పెట్టినట్టు ఉత్తరం రావడంతో ఎగిరి గంతేసాను. ఇంట్లో వాళ్ళు రమ్మన్న తారీఖు కన్నా రెండు రోజులు ముందే వెళ్లి వాలిపోయాను.

''ప్రకాష్‌గారూ...ప్రకాష్ గారూ.....'' గట్టిగా పిలుస్తోంది స్టెల్లా. ప్రహరీ గేటు తీసుకుని లోపలికి అడుగుపెట్టాను.

''మా ఇంటికి నా హృదయ పూర్వక స్వాగతం'' చిలిపిగా అంటూ లోపలికి నడిచింది. ధవళ వర్ణపు చీర, నలుపు జాకెట్ వేసుకుంది. కురులు జడ వేయకుండా వదిలేసి పైన రిబ్బన్ కట్టింది. తెల్లని ఆమె మోము అప్పుడే విచ్చుకున్న ఆలి చిప్పల మధ్య మెరుస్తున్న ముత్యంలో స్వచ్ఛతని పులికి పుచ్చుకుంది. పాదాల కదలికలకి లయబద్ధంగా ఊగుతున్న పిరుదులు కన్నుల పండుగ చేస్తున్నాయి.

హాలులో సోఫాలో కూర్చున్నాను. నాకు రెండు అడుగుల దూరంలో కూర్చుంది స్టెల్లా. ఆమె రాసుకున్న సెంటు పరిమళం నా నాసికకి మధురంగా తగులుతోంది.

''ప్రకాష్‌గారూ అసలు కార్యక్రమం మొదలుపెట్టే ముందు ఏం తీసుకుంటారు?''

''నాకేమీ వద్దు నీ అధరామృతమే చాలు సదిసేయి.'' అనాలనిపించింది కాని ధైర్యం చాలలేదు. ''ఏమీ వద్దు.'' అని పైకి అన్నాను.

''పాలు తాగండి'' అని నవ్వింది. నాకు సిగ్గుతో మొహం ఎరుపెక్కింది. అమ్మో స్టెల్లా ఎంత రొమాంటిగ్గా మాట్లాడుతోంది? నేను ఒకసారి ఆమె కేసి చూసి తల దించుకున్నాను. అప్పుడు నా దృష్టి ఆమె నాభి మీద పడింది. చీర అనే పరదా వెనుక దాగిన అరకులోయలా ఉంది. స్త్రీ అంటే సౌందర్య సింధువు కదా? ఎవరు ఎంత వర్ణించినా అది కేవలం ఒక బిందువు మాత్రమే. అందుకే స్త్రీ అందం కవులకు తరగని గని. రసపిపాస ఉండాలే కాని సౌందర్యోపాసనలో మనసు ఎంత సేద తీరుతుంది?

''ఇల్లు చూస్తూ ఉండండి. నేను వేడి వేడిగా ఏదైనా తెస్తాను.'' లేచి కిచెన్ లోకి వెళ్లింది.

''నీ కంటే వేడి ఇచ్చేది ఏముంది స్టెల్లా.'' అనుకుంటూ లేచాను. హాలు, కిచెన్, బెడ్‌రూమ్‌లు ఉన్న చిన్న పోర్షన్ చాలా శుభ్రంగా ఉంది. బెడ్‌రూమ్‌లోకి తొంగి చూసాను. మంచం మీద తెల్లని దుప్పటి పరచి ఉంది. తలగడల మీద 'స్వీట్ డ్రీమ్స్' అని రాసి ఉంది. ఇంకొద్ది సేపట్లో ఆ దుప్పటి నలిగి పోతుంది. స్టెలా ఒడిలో తను కరిగిపోతాడు. అలంకరణలో స్టెల్లాకి మంచి అభిరుచి ఉంది. ఇంటిని చూస్తుంటే ఆ సంగతి స్పష్టంగా తెలుస్తోంది.

సంశయంతో కాసేపు ఊగిస లాడినా ధైర్యంగా బెడ్‌రూమ్‌లోకి ప్రవేశించాను. ఈ గదిలోనే స్టెల్లా ద్వారా ప్రేమ పాఠాలు నేర్చుకోవాలి. హఠాత్తుగా నాకు వాత్స్యాయనుడు గుర్తొచ్చాడు. బ్రహ్మచారి అయినా కామసూత్రాలు రాసాడు. రకరకాల రతి భంగిమల్ని అద్భుతంగా వర్ణించాడు. అనుభవం లేకుండా ఎలా వర్ణించాడో? స్టెల్లా లాంటి వాళ్లెవరో సహాయం చేసి ఉంటారు.

ఒక మూలగా ఉన్న పుస్తకాల రేక్ నా దృష్టిని ఆకర్షించింది. అటువైపు నడిచాను. చాలా అందంగా పేర్చి ఉన్నాయి పుస్తకాలు. నా దృష్టిని నీలం రంగు కవరున్న పుస్తకం ఆకర్షించింది. దానిని తెరిచాను. ''ప్రేమతో రాబర్ట్.'' అని రాసి ఉంది. స్టెల్లా డైరీ అది. ఇతరుల డైరీ చదవడం సభ్యత కాదని మూసేసి యథాస్థానంలో పెట్టాను. ఈ రాబర్ట్ ఎవరో? బహుశా మొగుడయి ఉంటాడు.

''కాఫీ తీసుకోండి ప్రకాష్.'' ఒక కప్పు నాకిచ్చి తను ఒకటి తీసుకుంది. బెడ్‌రూమ్‌లో మంచం తప్ప కుర్చీలు లేవు. ''కూర్చోండి'' అంది మంచానికి ఒక వైపు తాను కూర్చుని. నా మనసు సంతోషంతో మునిగిపోయింది. మంచం నేదికి ఆహ్వానించింది. ఇంకేముంది? తాగడం పూర్తవగానే కార్యక్రమం ప్రారంభించడమే.

''ఉక్కబోస్తోంది కదూ?'' అంటూ లేచింది. కొంగుమీద చెయ్యి వేస్తుంటే నాగుండె ఝల్లు మంది. స్టెల్లా చీర విప్పుతోందా? కాని ఆమె ఆ పని చెయ్యలేదు. కొంగు సర్దుకుని ఫేన్ స్విచ్ వెయ్యడానికి నాదగ్గరికి వచ్చి ఒంగింది. నా తలపైన స్విచ్ బోర్డు ఉంది. ఆమె స్తనాలని అతి దగ్గరగా చూసాను. నిటారుగా నిలబడి ఉన్న వాటిని ఒక్కసారి స్పృశించాలని బలంగా కోరిక రగిలింది.

కరెంటు పోయింది. అంతా గాఢాంధకారం. మంచి అవకాశం దొరికింది. చేతులు పైకెత్తాను. కాని స్టెల్లా అక్కడి నుండి వెళ్లిపోయింది.

''ప్రకాష్ గారూ...'' స్టెల్లా పిల్చింది. నా మనసు ఉల్లాసంతో ఊయల ఊగుతోంది. స్త్రీ పురుషుల రతికేళి అద్భుతమైన ఆనందహేల. అనురాగ రంజితమైన పరస్పర చేష్టల్లో స్పందనాలు పొందిన తరువాత పరాకాష్టగా, ఒకరి ఆలింగనంలో మరొకరు ప్రేమ శిఖరాలు అధిరోహించే అద్భుత క్షణాల్లోని మధురత్వం ఊహించుకుంటేనే మది తీయగా మూల్గుతోంది.

''ప్రకాష్ గారూ కొంచెం పచ్చిగా మాట్లాడుతున్నానని ఏమీ అనుకోవద్దు. మీరు అడగకూడనిది అడిగారు. దాని వెనుక ఎవరున్నారో, ఏమిటో నాకు తెల్సు. మీరు అలా అడిగినప్పుడు నిజంగా ఆశ్చర్యపోయాను. ఈ కలియుగం చివరి పాదంలో మీలాంటి వాళ్ళు ఉన్నారంటే నమ్మకం కల్గడం లేదు.''

నాకు తల తిరిగిపోయినట్లయింది. హఠాత్తుగా కథ ఈ విధమైన మలుపు తిరిగిందేమిటి? పైగా ఎవరున్నారో



## సొంత గొంతు


తెలుగులో ప్రముఖంగా వెలుగుతున్న హీరోహీరోయిన్లు కొంతమంది తమ పాత్రకి తామే స్వరం ఇచ్చుకోకుండా మరొకరి గొంతుని అరువు తెచ్చుకోవడం తెలిసిందే. సుమన్, రాజశేఖర్, విజయశాంతి, రమ్యకృష్ణ, సౌందర్య ఇలా అనేక మంది వున్నారు. తెర వెనుక తెలుగు బాగా మాట్లాడగలిగినా ఇలా డబ్బింగ్ ఎందుకు చెప్పించుకుంటారో? అయితే ఇటీవల వచ్చిన 'ప్రియరాగాలు' చిత్రంలో సౌందర్య తన అసలు గొంతుని వినిపించి తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం మొదలు పెట్టింది. ఇలా మిగతా హీరో హీరోయిన్లు కూడా ప్రారంభిస్తారేమో చూడాలి!

- జె.ఎం.

## కథల పోటీ శృంగారం విభాగంలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ రచయిత గోపరాజు ఉమా నరసింహారావు

చదువు: బి.టెక్ (ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్) వృత్తి: హైదరాబాద్‌లో రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి ప్రయోగశాల (DRDL) లో సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంటు.

ప్రకృతి అందాలకు భాష్యం చెప్పే కోనసీమలోని రాజోలు దగ్గర మోరిలో పుట్టిన నేను ఊహ తెలిసినప్పట్నుంచీ ఆంధ్రభూమి పాఠకుణ్ణి. గతంలో నా సింగిల్ పేజీ కథ ప్రచురించి 'నేను కూడా రచయితని' అన్న సంతృప్తిని ఆంధ్రభూమి కల్పించింది. ఆ ఉత్తేజం, ప్రేరణతో చిన్న చిన్న కథలు రాసాను. వివిధ పత్రికలలో ప్రచురితం అయ్యాయి. హద్దుల్లో రాసిన శృంగార రసం పాఠకుడికి అద్భుతమైన ఆనందాన్ని ఇస్తుందని నా అభిప్రాయం. నేను రాసిన శృంగార కథ కన్సొలేషన్ బహుమతి అందుకోవడం- అందులోనూ 'భూమి'లో కావడం నాకు అనిర్వచనీయమైన ఆనందాన్ని కలుగజేస్తోంది. కళాకారుడికి బహుమతులు బలాన్నిచ్చే టానిక్స్ లాంటివి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ప్రోత్సహించి బహుమతి ఇచ్చిన న్యాయనిర్ణేతలకు, సంపాదక వర్గానికి నా కృతజ్ఞతలు.



-గోపరాజు ఉమా నరసింహారావు,
ఫ్లాట్-10, ఫ్లాట్-20, రామా అపార్ట్‌మెంట్స్, హుడా కాంప్లెక్స్,
సరూర్‌నగర్, హైదరాబాద్-500035

తెలుసంటుందేమిటి?

''అనవసరంగా ఆలోచించకండి ప్రకాష్ గారూ. మీ మెదడులో పడ్డ చిక్కు ముడులన్నీ నేనే విప్పుతాను.''

నాకు గుండెల్లో స్టెన్‌గన్‌లు పేలడం ప్రారంభించాయి. ఊహించినదానికి భిన్నంగా జరుగుతోంది.

''చాలామంది మగవాళ్ళకి స్త్రీ అంటే-ఆమె భార్య కావచ్చు. పరస్త్రీ కావచ్చు. కేవలం సెక్స్ అవసరం తీర్చే యంత్రంగా కనబడుతుంది. అమెకూ మనసుంటుంది దానిని రంజింప చేయాలనీ, వ్యక్తిత్వం ఉంటుంది కనుక గౌరవించాలని అనుకోరు. అలాంటి మగవాళ్ళ కోకొల్లలుగా ఉన్నారు. ఉదాహరణకి రామం లాంటి వాళ్ళు...''

నేను పక్కన బాంబు పడ్డట్టు అదిరి పడ్డాను. స్టెల్లా హఠాత్తుగా రామం ప్రస్తావన ఎందుకు తెచ్చింది?

''రామం లాంటి సంస్కార హీనుల సలహాలు ఇంతకంటే పైస్థాయిలో ఉండవు. స్త్రీ ప్రేమ ఒక రాగం లాంటిది. మంచి సంగీత కారుడి గొంతులో రాగం వింత అందాలతో బయల్పడినట్టు-పూర్ణపురుషుడు భర్తగా పొందిన స్త్రీ అతని ఆప్యాయతకి నవనీతంలా కరిగి జీవితాన్ని స్వర్గ తుల్యం చేస్తుంది. తొలి రాత్రి అంటే దంపతులకి ఎంతో మధురమైనది. ఒకరికొకరు అంకితమై జీవన పయనంలో వేసే తొలి అడుగు అది. అక్కడ శరీరాలు కలవడం అన్నది కాదు ముఖ్యం. రెండు హృదయాలు సంగమం చెంది తోడు నీడగా ఉండడానికి పునాది పడాలి.'' ఆపు చేసింది స్టెల్లా.

నాకు కళ్ళు తిరుగుతున్నట్టనిపిస్తోంది. స్టెల్లా మాటలు చివరికి ఎటు వెళతాయి?

''ఆ అనుభవం మొదటి సారిగా భార్యతోనే పంచుకోవడం అంత అద్భుతమైన విషయం ఈ సృష్టిలో మరొకటి లేదు. జీవిత భాగస్వామి కోసం శరీరాన్ని పవిత్రంగా ఉంచుకోవడం అనే అదృష్టం మీలాంటి కొద్దిమందికే దక్కుతుంది. మీ భార్య చాలా అదృష్టవంతురాలు. మీకు ఇంకొక విషయం చెప్పాలి. అప్పుడే పుట్టిన పసివాడు తల్లి స్తనం నోట్లో పెట్టగానే పాలు తాగుతాడు. అలా తాగాలని ఎవరూ చెప్పరు నేర్పరు. సెక్స్ కూడా అంతే. జీవన చక్రంలో మనిషికి సహజంగా దేవుడి ద్వారా లభించే వరాలలో అది ఒకటి. పూలమొక్క కొంతకాలం ఎదిగిన తరువాత సువాసనలు వెదజల్లే పూలను పూస్తుంది. ఎలా పూయాలో ఎవరైనా నేర్పుతారా?

అది దాని ధర్మం. స్త్రీ పురుషుల కలయిక కూడా శారీరక ధర్మాల్లో ఒక భాగం. ఇద్దరికీ ఆనందం లభిస్తుంది. భార్యతో కాకుండా వేరొకరితో అనుభవం సంపాదించాలని మీరెందుకనుకున్నారు?''

''భార్య దగ్గర మొదటి రాత్రి ఫెయిలయితే.....''

''హీనంగా చూస్తుందని రామం చెప్పాడు.'' మాటలు పూర్తి చేసింది స్టెల్లా. నాకు షాక్ కొట్టినట్టయింది.

''ఏ స్త్రీ అలా ఆలోచించదు. మీరు మరోకోణంలో ఎందుకు ఆలోచించలేదు? రామం చెప్పిందే వేదంగా ఎందుకు తీసుకుంటున్నారు? మీ భార్య తెలివైనదైతే ఫెయిలయిన మిమ్మల్ని చూసి ఆ అనుభవం మొదటిసారి అని గ్రహించి మంచి భర్త లభించినందుకు సంతోషపడుతుంది.''స్టెల్లా మాటల కిరణాలు తాకి నా హృదయాకాశంలో అనుమానపు మేఘాలు కరిగిపోయాయి.

''ప్రకాష్‌గారూ మీకు ఆ అనుభవం అందించడానికి ఒప్పుకుని ఈ క్లాసు తీసుకుంటున్నానని విసుక్కుంటున్నారు కదూ? నేను పిలవకపోతే ఆ రామం మీకు మరేదో చెడ్డదారి చూపెడతాడు. మీరు చేసిన పని తాలూకు నీడలు మీ సంసారం మీద పడతాయి. మీ మనసులో ఉన్న పెద్ద ప్రశ్న ఏమిటో నాకు తెల్సు. మీరు నన్ను అడగడం వెనుక రామం ఉన్నాడని నాకు ఎలా తెల్సిందని కదూ? మీ ఇద్దరి సంభాషణ రికార్డ్ రూంలో జరుగుతున్నప్పుడు నేను కొంచెం లోపలిగా ఉన్న బీరువాలో ఫైలు వెతుకుతున్నాను. నా ఉనికిని మీరు గుర్తించలేదు.''

ఒక్క నిమిషం మౌనం వహించింది స్టెల్లా. నీచంగా ఆలోచించినా ఎంతో సంస్కారంతో నాకు బుద్ధి చెప్పిన స్టెల్లాకు ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలి?

'' నా వ్యక్తిగత జీవితం గురించి కూడా మీకు కొంచెం చెప్పాలి. నామీద ఎప్పటి నుండో కోరికతో ఉన్నాడు రామం. నేను తిరస్కరించాను. నా పెళ్ళయిపోయిన తరువాత కూడా నన్ను వదిలి పెట్టలేదు. ఇంకా వెంటబడుతూనే ఉన్నాడు. నా భర్త రాబర్ట్‌కి అమెరికాలో ఉద్యోగం వచ్చి వెళ్లిన తరువాత అతని ఆగడాలు మితిమీరిపోయాయి. ఫిర్యాదు చేస్తే అతని ఉద్యోగం పోతుంది. భార్యాపిల్లలు వీధిన పడతారని భావించి జాలితో వది లేసాను. నేను దక్కలేదన్న కోపంతో ఆఫీసులో రకరకాల పుకార్లు పుట్టించాడు. నా భర్తకి నామీద నమ్మకం ఉంది. ఇలా కుక్కల్లా మొరిగే రామం లాంటి వాళ్ల గురించి నేనెందుకు బాధపడాలి? నా వీసా తయారయిపోయింది. త్వరలో అమెరికా వెళుతున్నాను. నామీద కసితో మిమ్మల్ని ఉసిగొల్పాడు. అతని ఉద్దేశ్యం నన్ను అవమానించడమే.''స్టెల్లా మాటలు పూర్తికాగానే కరెంటు వచ్చింది.

పరిసరాల్లో, నా మనసులోనూ చీకటి తొలగిపోయింది. ''నన్ను క్షమించండి!'' రెండు చేతులూ జోడించాను.

''బాధ పడకండి ప్రకాష్ గారూ. భార్యాభర్తల మధ్య ఉండవలసినది వాంఛ కాదు అనుబంధం, అనురాగం. మొదటిది తాత్కాలికమైనది. మిగిలినవి శాశ్వతంగా ఉండి పోవాల్సినవి. అనవసరమైన ఆలోచనలు మానేసి మీ వైవాహిక జీవితాన్ని ఆనందమయం చేసుకోండి.'' ఆప్యాయంగా నా తల మీద చెయ్యి వేసింది.

నేను హైదరాబాదు నుండి మా ఊరు వెళ్లినప్పుడు ఇంట్లో అడుగుపెట్టగానే అమ్మ పలకరింపు తాలూకు స్పర్శ అందులో కనబడింది.

★

